ప్రజల చేతిలో

www.ayudamdaily.com

ఆయుధం

The Common People's Voice

శనివారం | జులై 25, 2026 | సంపుటి : 7 | సంచిక : 50 | పేజీలు : 2

నీలా, నిత్యాక్రమంలో అమ్మవారు

- పదోరోజు శాకంబరీ ఉత్సవాలు

2 లో

'క్యూర్'లో ఇందిరమ్మ ఇళ్లు

జనావాసాల మధ్యే ఉండాలి

హైదరాబాద్, ఆయుధం: నగరంలోని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇళ్లపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న వివిధ స్థలాలను గుర్తించాలని సూచించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో స్థలాలను గుర్తించినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించిన స్థలాలను తీసుకుని.. ఆయా శాఖలకు వేరే చోట కేటాయించాలని రేవంత్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లను జనావాసాలకు దూరంగా కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశముందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజల పని ప్రదేశాలకు దగ్గరగా.. జనావాసాల పరిధిలో ఇళ్లు నిర్మిస్తే నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారన్నారు. క్యూర్ ఏరియాలోని పలు నియోజకవర్గాల్లో ఒక్కో ఫ్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో ఇళ్లు నిర్మించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ.11 లక్షలు ఖర్చవుతుండగా, దీనిలో ప్రభుత్వం రూ. 5 లక్షల మేర సబ్సిడీని అందించనుంది. మిగిలిన రూ.6 లక్షలు లబ్ధిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. భూమికయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించనుంది. తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ఫ్లాట్లు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజిగిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించనున్నారు. ఈ నియోజకవర్గాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాల్సిందే

చర్చల్లో కేంద్రానికి సీజేపీ డెడ్‌లైన్

- ప్రభుత్వానికి లిఖితపూర్వక ప్రతిపాదన పెట్టిన సీజేపీ
- ప్రతిపాదనను కేంద్రమంత్రి జేపీ నడ్డాకు అందించిన ప్రతినిధులు
- శనివారం మళ్లీ ప్రభుత్వంతో సమావేశం కానున్నట్లు వెల్లడి
- ధరేంద్రను తొలగించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్న సీజేపీ



ఢిల్లీ, ఆయుధం: పేపర్ లీక్ ఘటనలతో దేశవ్యాప్తంగా నిరసనలు చేలరేగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) మధ్య చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో మూడు ప్రధాన డిమాండ్లను కేంద్రం ముందు ఉంచామని సీజేపీ పేర్కొంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను రాజీనామా చేయాల్సిందేనని కోరామని తెలిపింది. అలాగే, ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇవ్వాలని, విద్యార్థులపై నమోదైన కేసులు కొట్టివేయాలని కోరామని పేర్కొంది. అయితే, ఈ మూడు డిమాండ్లను పరిష్కరించేందుకు శనివారం మధ్యాహ్నం వరకు వేచి చూస్తామని సీజేపీ వెల్లడించింది. కాగా, గంటన్నరకు పైగా వీరి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విద్యావ్యవస్థలో సమూల సంస్కరణలు తీసుకురావాలని సీజేపీ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు కేంద్రమంత్రులకు వినతిపత్రం అందించారు. పరిహారం, కేసుల ఎత్తివేతకు కేంద్రం సానుకూలంగా ఉందన్న సీజేపీ ప్రతినిధులు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేవరకు ఉద్యమం ఆగదని తేల్చిచెప్పారు. ఈ భేటీకి ప్రభుత్వం తరపున కేంద్రమంత్రులు జేపీ నడ్డా, జితేందర్ సింగ్ హాజరయ్యారు. సీజేపీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్, జాతీయ అధికార ప్రతినిధి అశుతోశ్ హాజరయ్యారు. "ప్రభుత్వంతో సుదీర్ఘ చర్చలు జరిగాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా లేదా ఆయన్ను పదవి నుంచి తొలగించకుండా మేం శాంతికి అంగీకరించబోమని ప్రభుత్వానికి చాలా స్పష్టంగా చెప్పాం. ఈ అంశంపై సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వం శనివారం మధ్యాహ్నం వరకు సమయం అడిగింది. ఒకవేళ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా లేదా తొలగింపు త్వరగా జరగకపోతే, ఈ ఆందోళనలు మరింత తీవ్రమవుతాయి. త్వరలోనే సీజేపీ మరో జాతీయ స్థాయి ఉద్యమానికి పిలుపు ఇవ్వాల్సి ఉంటుంది. పరిహారం, న్యాయపరమైన కేసుల విషయంలో ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఇది సానుకూల పరిణామం. మళ్లీ ప్రభుత్వంతో శనివారం (మిగతా 2 లో..)

యువత పోరాటానికి అండగా ఉంటాం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, ఆయుధం: దేశ వ్యాప్తంగా విద్యార్థులు, యువత కదం తొక్కుతున్నారు. వారి పోరాటానికి అండగా ఉండేందుకే నిరసన కార్యక్రమం చేపట్టామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. దిల్లీ ఘటనలకు నిరసనగా, విద్యార్థులకు సంఘీభావంగా హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ''దిల్లీలో పార్టీలకు అతీతంగా నిరసనలు కొనసాగుతున్నాయి. దిల్లీ జంతర్ మంతర్ వద్ద యువత గళం విప్పుతున్నారు.

(మిగతా 2 లో..)

బంగ్లాదేశ్ అధ్యక్షుడు

రాజీనామా

జాతీయం, ఆయుధం: బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహ్మద్ షాబుద్దీన్ రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతోనే ఆయన తన పదవికి రాజీనామా చేశారని పేర్కొంటూ స్థానిక మీడియా వెల్లడించింది. మాజీ న్యాయవాది, అవామీ లీగ్ పార్టీకి చెందిన షాబుద్దీన్ ఏప్రిల్ 2023లో అధ్యక్షుడి గా ఎన్నిక య్యారు. నాటి నుంచి అదే స్థానంలో కొనసాగుతున్నారు. పదవీ కాలం 2028 ఏప్రిల్ వరకు ఉన్నప్పటికీ ముందుగానే అధ్యక్ష పదవి నుంచి దిగిపోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. షేక్ హసీనా పదవీచ్యుతురాలైనప్పటి నుంచి షాబుద్దీన్ అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలనుకుంటున్నట్లు పలుమార్లు బహిరంగంగానే వెల్లడించారు. హసీనా దేశం విడిచి వెళ్లిపోయాక యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురిచేసిందని షాబుద్దీన్ గతంలో పేర్కొన్నారు. దేశ తాత్కాలిక ప్రభుత్వం తనకు తగిన గౌరవం ఇవ్వట్లేదని.. ఫిబ్రవరిలో బంగ్లా ఎన్నికలు జరిగిన అనంతరం పదవికి రాజీనామా చేస్తానని చెప్పారు. అదే నెలలో బంగ్లాదేశ్ నూతన ప్రధానిగా తారిఖ్ రెహమాన్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ క్రమంలోనే షాబుద్దీన్ అధ్యక్ష పదవి నుంచి వైదొలిగినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై బంగ్లాదేశ్ ప్రభుత్వం అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

పేపర్ లీకేజీలతో యువత జీవితాలతో చెలగాటం

- కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
- కార్పొరేట్ శక్తుల చేతిలో ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా
- మతం పేరుతో ప్రజల్ని మోసం చేస్తూ ఓట్లు దండుకుంటున్న బీజేపీ

2 లో

- అయోధ్య రామాలయంలో నిధులను దోచుకున్నదేవరు?
- దోషులను ప్రజలముందు నిలబెట్టి మోడీ నిజాయితీని నిరూపించుకోవాలి
- రాష్ట్రంలోని రైతులకు సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలి
- సిపిఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ, ఆయుధం: పంచాయతీ రాజ్, టీజీఈడబ్ల్యూఐడీసీ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పంచాయతీ రాజ్, టీజీఈడబ్ల్యూఐడీసీ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, వివిధ సంక్షేమ గురుకుల విద్యాలయాలు, ఈజీఎస్, స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్బీఎం)అభివృద్ధి పనుల పురోగతిపై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పాఠశాలలు, వివిధ సంక్షేమ గురుకులాల్లో పంచాయతీ రాజ్, టీజీఈడబ్ల్యూఐడీసీ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన, చేపట్టనున్న అభివృద్ధి పనుల పురోగతి గురించి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఇంకుడు గుంతల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యే విధంగా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అభివృద్ధి పనుల్లో తప్పనిసరిగా పురోగతి ఉండాలన్నారు. అభివృద్ధి పనుల్లో గ్రౌండింగ్ కాని వాటిని వెంటనే గ్రౌండింగ్ చేసి పనులను వేగంగా పూర్తి చేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల్లో టాయిలెట్స్, తదితర పనులతో పాటు అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో వేగం పెంచేందుకు అధికారులు ప్రతిరోజు ఫోలో అప్ చేయాలన్నారు. మహిళా సంఘాల వీవో భవనాల నిర్మాణ పనులలో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం ఉండొద్దన్నారు.

పాలన గాలికి..

- వరంగల్ సమీకృత కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించకుండా కాంగ్రెస్ కాలయాపన
- విద్యుత్ సబ్‌స్టేషన్ పేరుతో డ్రామాలు
- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

వరంగల్, ఆయుధం: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి ప్రజా పాలనను పూర్తిగా గాలికి వదిలేసింది" అని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వరంగల్ జిల్లా ప్రజల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం భవన పనులు దాదాపు పూర్తికావచ్చినా, దానిని ప్రారంభించకుండా ప్రభుత్వం కాలయాపన చేయడాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడదల చేశారు. రూ. 80 కోట్ల ప్రజల సొమ్ముతో ఆజంజాహి మిల్లు మైదానంలో ఐడీఓసీ భవనాన్ని నిర్మించినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం వల్లే నేటికీ అది ప్రజలకు అందుబాటులోకి రాలేదని విమర్శించారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఒకే చోట ఉంటే ప్రజలకు పాలన సులువవుతుందనే ఉద్దేశంతో నిర్మించిన ఈ భవనాన్ని ప్రారంభించకపోవడం వల్ల, ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాలు ఇరుకైన భవనాల్లో కొట్టుమిట్టాడుతున్నాయని, దీని వల్ల వరంగల్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాకు మంత్రిగా ఉంటూ స్థానిక సమస్యలను పరిష్కరించడంలో కొండా సురేఖ పూర్తిగా విఫలమయ్యారని రవికుమార్ విమర్శించారు. సొంత జిల్లాలో ఇంత పెద్ద ప్రభుత్వ భవనం సిద్ధంగా ఉన్నా, దాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే కనీస ఆలోచన లేదా శ్రద్ధ మంత్రికి లేకపోవడం సిగ్గుచేటన్నారు. మంత్రి పదవిని కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే వాడుకుంటున్నారు తప్ప, వరంగల్ జిల్లా అభివృద్ధిని, ప్రజల అవసరాలను ఆమె పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని... కేవలం రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తూ, ప్రజోపయోగకరమైన భవనాల ప్రారంభోత్సవాలను కావాలనే వాయిదా వేస్తోందని విమర్శించారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ వంకతో కాలయాపన

విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక సబ్ స్టేషన్ పనులను ఇన్నాళ్లూ పెండింగ్‌లో పెట్టి, ఇప్పుడే దానికి శంకుస్థాపనల డ్రామాలు చేయడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనం అన్నారు. వరంగల్ జిల్లాకు తలమానికంగా మారాల్సిన ఐడీఓసీ భవనాన్ని తక్షణమే ప్రారంభించి, అన్ని ప్రభుత్వ శాఖలను ఒకే చోటకు చేర్చి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని గంట రవికుమార్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై, నిర్లక్ష్య వైఖరిపై బీజేపీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు చేపడతామని రవికుమార్ హెచ్చరించారు.

28న సాంస్కృతిక, సృజనాత్మక పోటీలు

- జిల్లా యువజన అధికారి భూక్యా సంజీవ్

2 లో

జూ పార్కులో వర్షపు నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్ వెంకన్న

వరంగల్, ఆయుధం: హనుమకొండలోని కాకతీయ జులాజికల్ పార్కులో ప్రతి వర్షాకాలంలో వర్షపు నీరు నిల్వ ఉండి కొన్ని ప్రాంతాలు ముంపునకు గురవుతున్న నేపథ్యంలో, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న శుక్రవారం జిల్లా అటవీ శాఖాధికారి ముకుందరెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జూ పార్కులో నీరు నిల్వ ఉండే ప్రాంతాలు, సహజ నీటి ప్రవాహ మార్గాలు, నాలాలను పరిశీలించిన కమిషనర్, సమస్యకు గల కారణాలను అటవీ శాఖ అధికారులతో చర్చించారు. నాలాల విస్తరణ, డీసిల్టింగ్ తదితర చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, జూ పార్కులో వర్షపు నీటి నిల్వ సమస్యకు శాస్త్రీయంగా అధ్యయనం చేసి, శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర ప్రణాళిక రూపొందించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ పరిశీలనలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజు కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, అసిస్టెంట్ క్యూరేటర్ మయూరి, బల్దియా డీఈలు, ఏఈలు, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జెండా తొలగించి చెత్తలో వేయడం దుర్మార్గం

- శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తే బీజేపీ శ్రేణులు చూస్తూ ఊరుకోవు
- బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

నీలా, నిత్యాక్రమంలో అమ్మవారు

■ పదోరోజు శాకంబరీ ఉత్సవాలు

వరంగల్, ఆయుధం: శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు పదవ రోజుకు చేరుకున్నాయి. జ్యోతిశ్శాస్త్రం ప్రకారం దశమీ తిథికి అధిదేవత యముడు. ఈ తిథికి దశమహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి నీలా అమ్మవారు అధిదేవత. ఈమె యముని యొక్క సంహార శక్తి ఈమెను ఆరాధించిన వారిని మృత్యువు బాధించదు. ఈమె భక్తులు దీర్ఘమైన ఆయుష్కును కలిగియుంటారు. అనగా ఈతి బాధలు ఈమె భక్తుల దరిచేరవు. ఇహపర సౌఖ్యాలను ఈ నీలా అమ్మవారు ప్రసాదిస్తుంది. అట్లాగే షోడశీ క్రమాన్ని అనుసరించి ఈ రోజుకు అధిదేవత నిత్యా భక్తులకు శాశ్వతమైన ఆనందాన్ని ఈ మాత ప్రసాదిస్తుంది. కాబట్టి ఈ మాతను నిత్యా అని శాస్త్రాలు చెబుతున్నాయని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. శుక్రవారం కావడంతో భక్తులు దేవాలయానికి అమ్మవారి దర్శనమునకు పోటెత్తారు. దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయుట జరిగిందని ఈ.ఓ సునీత తెలిపారు.

ఎమ్మెల్యే గండ్ర పూజలు

భద్రకాళి అమ్మవారిని భూపాలపల్లి జిల్లా శాసన సభ్యులు గండ సత్యనారాయణ రావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎం.ఎల్.ఏ కు ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం ఆలయంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మాడవీధులు, రాజగోపురం నిర్మాణం ప్లాను కుడా అధికారి అజిత్ రెడ్డి, ఈ.ఓ సునీత, ప్రధానార్థకులు భద్రకాళి శేషులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ వరుణ్, దేవాలయ సిబ్బంది హరినాథ్, కృష్ణ, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

పేపర్ లీకేజీలతో యువత జీవితాలతో చెలగాటం

- కార్పొరేట్ శక్తుల చేతిలో ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా
- అయోధ్య రామాలయంలో నిధులను దోచుకున్నదేవరు?
- దోషులను ప్రజలముందు నిలబెట్టి మోడీ నిజాయితీని నిరూపించుకోవాలి
- బిజెపి పాలనలో విసిగిపోయిన యువత జనత కాక్రోచ్ పార్టీ పేరుతో కొత్త పార్టీ
- నీట్ లీకేజీ కి కారణమైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
- రాష్ట్రంలోని రైతులకు సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలి
- సిపిఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు

రఘునాథపల్లి, ఆయుధం: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నీట్ పేపర్ లీకేజీ తో దేశంలోని యువత జీవితాలతో చెలగాటమాడుతోందని సిపిఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కేంద్రం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలకేం ద్రంలోని ఏ ఎస్ ఆర్ గార్డెన్ లో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సిపిఐ జనగామ రాజకీయ శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశి వరావు, సిపిఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో ఉన్న సంపదను అంబానీ ఆదానిలకు దోచిపెడుతూ దేశాన్ని కార్పొరేట్ కబంధహస్తాల్లో నలిపివేస్తూ ప్రజల్ని బిచ్చగాళ్లుగా మారుస్తున్నారని అయన మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం నీట్ పేపర్ లీకేజీతో కోట్లలో ప్రజల సొమ్మును కొల్లగొడుతూ యువత రోడ్డున పడేస్తున్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీ పై ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు శాంతియుతంగా నిరసన తెలియజేస్తుండగా ఢిల్లీ పోలీసులు విద్యార్థుల పై లాఠీలతో విరుచుకుపడుతూ విచక్షణ రహితంగా అమ్మాయిలని చూడకుండా లాఠీచార్జి చేయడం పట్ల అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 12 ఏళ్ల బిజెపి ప్రభుత్వ పాలనలో విసిగిపోయిన ఉద్యోగాలు రాక విసిగిపోయిన యువత అసహనంలో నుంచి పుట్టుకొచ్చిందే జనతా కాక్రోచ్ పార్టీ. సోనామ్ వంగ్ చుంగ్ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేస్తుండగా అయన డిమాండ్లను పరిష్కరించాల్సింది పోయి అతన్ని పోలీసుల చెప్పి ఎత్తుకెళ్లి ఆసుపత్రిలో వేయడం వెనక ప్రధాని మోడీ ఆంతర్యం ఏమిటో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. నీట్ పేపర్ లీకేజీకి కారణమైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని అయన డిమాండ్ చేశారు. బిజెపి పాలనలో రైతులు, కార్మికులు, కర్షకులు, పేద, మధ్య తరగతి, నిరుద్యోగులు, మహిళలు ఎవరు కూడా సంతృప్తిగా లేరని అయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా లు కలిసి జై శ్రీరాం అంటూ మతం పేరుతో ప్రజల్ని రెచ్చగొడుతూ ఓట్లు దండుకోవడానికి ప్రజల్ని మోసం చేస్తున్నారని అయన ఆరోపించారు. అయోధ్య రామాలయంకు సంబంధించిన రూ.200 కోట్ల నిధులు మాయం వెనక అసలు దోషులెవరో ప్రజల ముందు ఉంచి ప్రధాని మోడీ తన నిజాయితీని నిరూపించు కోవాలని అయన డిమాండ్ చేశారు. వీళ్ళ ప్రజల్ని ఉద్ధరించేది అంటూ అయన కాంగ్రెస్, బీఆర్ఎస్ ల తీరుపై ఒక్కసారి ప్రజలు ఆలోచన చేయాలని అయన కోరారు. ఏల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో సరియైన సమయంలో వర్షాలు కురవక భూములు బీడు వారి రైతులు సాగు నీళ్ల కొరకు ఎదురు చూస్తున్నారని అయన తెలిపారు. క్యాబినెట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దేవాదుల రిజర్వాయర్ల ద్వారా సాగునీటిని అందించాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వందేళ్లకు పైన చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ సిద్ధాంత లకు ఎంతోమంది మహా మహా నాయకులు పదవులకు ఆశించకుండా దేశంలో ఎక్కడ, ఎప్పుడు ప్రజలకు ఏ అన్యాయం జరిగిన ముందుండి పోరాడేది కమ్యూనిస్టులే అయన గుర్తు చేసారు. అనంతరం కుర్చపల్లి గ్రామానికి చెందిన కొంతమంది ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు సమక్షంలో సిపిఐ పార్టీ జెండా కప్పుకొని పార్టీలో చేరారు. సిపిఐ సీనియర్ నాయకుడు గొరిగే సోమయ్య చేత ఎమ్మెల్యే కూనంనేని సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరింప జేశారు. సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇట్టబోయిన ఉమా మహేష్, నాయకులు అది సాయన్న, పాతూరి సుగుణమ్మ, ఆకుల శ్రీనివాస్, కందుకూరి మల్లేశం, సొప్పరి సోమయ్య, జ్యావర రమేష్, శ్రీశైలం, సదానందం, కుమారస్వామి, యాదలక్ష్మి, ప్రశాంత్ రెడ్డి, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాల్సిందే

సమావేశం కానున్నాం. ధర్మేంద్ర ప్రధాన్‌ను రాజీనామా చేస్తారని మేం ఆశిస్తున్నాం." అని సీజేపీ జాతీయ అధికార ప్రతినిధి అశుతోశ్ రాంకా వెల్లడించారు.

మరోసారి చర్చలు ఉంటాయి : నడ్డా

మరోవైపు, సీజేపీ ప్రతినిధులతో చర్చలు సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిగాయని కేంద్ర మంత్రి జేపీ నడ్డా చెప్పారు. అనేక కోణాల్లో అన్ని అంశాలపై చర్చించామని పేర్కొన్నారు. అయితే, ఈ చర్చల్లో ఆందోళనకారుల ప్రధానంగా మూడు డిమాండ్లు తమ ముందు ఉంచారని ఆయన తెలిపారు. శనివారం మధ్యాహ్నం తర్వాత మరోసారి చర్చలు ఉంటాయని వెల్లడించారు.

'ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా లోడ్ అవుతోంది' ఇదిలా ఉండగా, ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే మోదీని కోరారు. ఒకవేళ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తీసుకోకపోతే, దేశవ్యాప్తంగా రోడ్లపైకి వచ్చిన యువత మీ రాజీనామాను కోరడం ప్రారంభిస్తారని వ్యాఖ్యానించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేస్తే విద్యార్థుల కంటే మోదీకే ఎక్కువ మేలు ఉంటుందని తెలిపారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా లోడ్ అవుతోందని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

యువత పోరాటానికి అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి..)

యువత పోరాటానికి అండగా ఉందేందుకే నిరసన కార్యక్రమం చేపట్టాం. దిల్లీ మెదలు పంచి తెలంగాణ సాధించిన పార్టీ బీఆర్ఎస్. కేంద్రంలోని భాజపా మతం పేరుతో రాజకీయం చేస్తోంది. రాజకీయ అజెండాతో యువత పోరాటాన్ని మలినం చేయొద్దు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పారు. 12 ఏళ్లు అయింది.. 24 కోట్ల ఉద్యోగాలు వచ్చాయా? ప్రశ్నాపత్రం లీకేజీ ఒక్క దాని కోసమే కాదు ఆందోళనలు.. నిరాశ, నిస్పృహలో యువత ఉన్నారు. న్యాయం చేయాలని విద్యార్థులు అడిగితే.. పోలీసులతో కొట్టిస్తున్నారు'' అని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, యువత కార్యక్రమానికి భారీగా హాజరయ్యారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ టెండర్ ప్రక్రియ

త్వరగా పూర్తి చేయాలి

■ జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న

వరంగల్, ఆయుధం: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ (యూజీడీ) ప్రాజెక్టు టెండర్ ప్రక్రియ పురోగతిపై జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న శుక్రవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులు, బిల్ట్‌కాన్ సంస్థ ప్రతినిధులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా టెండర్ ప్రక్రియ ప్రస్తుత స్థితి, చేపట్టాల్సిన తదుపరి చర్యలపై అధికారులతో సవివరంగా చర్చించి, పెండింగ్ అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కమిషనర్ మాట్లాడుతూ, జీడబ్ల్యూఎంసీ పరిధిలో ఏర్పాటు చేయనున్న ఏడు ఎస్‌టీపీల (సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు) కోసం అవసరమైన భూ సేకరణ పూర్తయిందని తెలిపారు. టెండర్ ప్రక్రియ ప్రస్తుతం తుది దశలో ఉన్నందున, మిగిలిన ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో బల్లియా సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, బిల్ట్‌కాన్ సంస్థ ప్రతినిధి అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ బర్త్‌డే సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం

హనుమకొండ, ఆయుధం: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదినం సందర్భంగా కేటీఆర్ పిలుపు మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం నిర్వహించారు. 52 వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు నాగరాజు గారి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 50 మంది కార్యకర్తల పిల్లలకు బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు దుగ్గింపూడి రంజిత్ రెడ్డి స్కూల్ ఫీజుల నిమిత్తం చెక్‌లు అందజేశారు. అదేవిధంగా 29వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు వడిచర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు వర్షాకాలంలో అవసరమయ్యే గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు వడిచర్ల ప్రసాద్, నాగరాజు, జీవన్, శేఖర్, తప్లీమా, ఖాజా, గుడికందుల వినోద్ కుమార్, నరేంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు.

28న సాంస్కృతిక, సృజనాత్మక పోటీలు

హనుమకొండ, ఆయుధం: మై భారత్, భారత యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో "నషా ముక్త్ భారత్" కార్యక్రమం సందర్భంగా ఈనెల 28న ఉదయం 10.00 గంటలకు హనుమకొండలోని పింగళి ప్రభుత్వ మహిళా కళాశాలలో వివిధ సాంస్కృతిక మరియు సృజనాత్మక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన అధికారి భూక్యా సంజీవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో జానపద గీతాల పోటీ, జానపద నృత్య పోటీ, వాదోపవాదాల పోటీ, నుక్కడ్ నాటక్ / మైమ్ పోటీ, రీల్ మేకింగ్ పోటీ, చిత్రలేఖన పోటీ, నినాద రచన పోటీ, స్లామ్ పొయెట్రీ పోటీ ఉంటాయన్నారు. ప్రతి పోటీలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని పేర్కొన్నారు. 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీ యువకులు ఈ పోటీలలో పాల్గొనవచ్చు. ఆసక్తి గల అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు భుక్యా సంజీవ్, జిల్లా యువజన అధికారి మై భారత్, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారిని 8074664539 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

విద్యార్థుల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు మానుకోవాలి

- రూ.12వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి
- డా.చందుపట్ల కీర్తి రెడ్డి

భూపాలపల్లి, ఆయుధం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో "ఫీజుల బకాయిలు - బీజేపీ లడాయి" సన్నాహక సమావేశాన్ని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిబ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పూర్తిగా విస్మరించి ఇప్పుడు వారి పేరుతో రాజకీయ డ్రామాలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో రూ.12 వేల కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఫీజులు చెల్లించకపోవడంతో వేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు అప్పులు చేసి, బంగారం కుదువబెట్టి ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీ అవకాశవాద రాజకీయాలకు నిదర్శనమన్నారు. విద్యార్థులపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి, సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యం ముసుగులో ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని, రైతులు, విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసి రాజకీయ డ్రామాలకు తెరలేపుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక, ప్రజావ్యతిరేక విధానాలపై భారతీయ జనతా పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అనంతరం బీజేవైఎం భవిష్యత్ కార్యాచరణ పోస్టర్‌ను డా. చందుపట్ల కీర్తి రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి ప్రదీప్ రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్, రాష్ట్ర నాయకులు బట్టు రవి, జిల్లా కార్యదర్శి శివరాత్రి వేణు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బూర పద్మ, బీజేవైఎం నాయకులు మహేష్, భగవాన్, లాడే శివ, వంశీ, సురేష్, శివరాజ్, హరీష్, దేవేందర్, మణికుమార్ సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి ఎర్ర తదితరులు పాల్గొన్నారు.

బిజెపి జెండాను తొలగించి చెత్తలో వేయడం దుర్మార్గం

- ప్రజాస్వామ్యయుతంగా ఎదుర్కొనే సత్తా లేకనే బీఆర్ఎస్ నాయకుల నీచమైన చర్యలు
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తే బీజేపీ శ్రేణులు చూస్తూ ఊరుకోవు.
- బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తీవ్ర ఆగ్రహం

వరంగల్, ఆయుధం: తూర్పు నియోజకవర్గం 36వ డివిజన్ చింతల్ పోచమ్మ గుడి ఎదురుగా ఉన్న భారతీయ జనతా పార్టీ జెండాను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తొలగించి, విసిరి పారేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ జన్మదిన వేడుకల పేరుతో బీఆర్ఎస్ శ్రేణులు చింతల్ పోచమ్మ గుడి వద్ద చేసిన హంగామాలో, ఉద్దేశపూర్వకంగానే పక్కనే ఉన్న బిజెపి జెండాను తీసి అవతల పారేశారని ఆయన మండిపడ్డారు. కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను పక్క పార్టీల జెండాలను అవమానించడానికి వాడుకోవడం బీఆర్ఎస్ అరాచక రాజకీయాలకు నిదర్శనమని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ గుండాలు, అల్లరి మూకల ఇటువంటి ఉన్మాద చర్యలను బిజెపి ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఒక రాజకీయ పార్టీ జెండాను గౌరవించలేని సంస్కృతి లేనివారే ఇలాంటి పనులకు ఒడిగడతారని విమర్శించారు. అధికారం లేకపోయినా బీఆర్ఎస్ నాయకుల్లో అహంకారం, గుండాయిజం తగ్గలేదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. వెంటనే సదరు ఘటనకు బాధ్యులైన బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. తదనంతరం మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో సిఐ నికలిసి దరఖాస్తు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంట రవి, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మండల అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, కందిమల్ల మహేష్, ఆడెపు వెంకటేష్, మార్టిన్ లూథర్, మాదాసు రాజు, బోడికుంట్ల శివశంకర్, అంకాల జనార్దన్, చిలువేరి రవీందర్, నోముల రతన్, సతీష్, బంకర్ రాజ్ కుమార్, ఆకారపు శేఖర్, మేడిశెట్టి మధు, పాపయ్య, ఎల్లయ్య, శ్రీధర్, చంద్రమోహన్, గాధల కుమార్, కనుకుంట్ల రంజిత్, బొడ్డు రాకేష్, జోగు మధు, షామకూరి నవీన్, వైట్ల గణేష్, సూర శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ చేసిన సర్పంచ్

వేలేరు, ఆయుధం: వేలేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను వేలేర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బిల్లా యాదగిరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉండాలని, హాస్పటల్ కి వచ్చే పేషెంట్స్ కు నాణ్యమైన వైద్యం ని అందించాలని, సిబ్బంది ఎవరైనా వారి విధుల పట్ల నిర్లక్షంగా వ్యవహరిస్తే వారిపై ఎమ్మెల్యే కి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఎవరైనా అనారోగ్యంతో ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయించుకోవాలని, ప్రజలను కోరారు.

బాల్య వివాహాలతో పేదరికం

■ సినీ నటుడు రాజీవ్ కనకాల

హైదరాబాద్, ఆయుధం: బాల్య వివాహాలతో తరాల మధ్య పేదరికం కొనసాగుతోందని సినీ నటుడు రాజీవ్ కనకాల పేర్కొన్నారు. హైదరాబాదులో జరిగిన ఒక కార్యక్రమంలో అయన బాల్యవివాహాల నిరోధక పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండకుండా అమ్మాయికి, 21 ఏళ్లు నిండకుండా అబ్బాయికి వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, ఎంతటి వారినైనా శిక్షించే హక్కు చట్టాలకు ఉందని హెచ్చరించారు. చిన్న వయసులోనే పెళ్లి చేసుకున్న వారిలోనే గృహహింస అధికమని, స్థూలంగా పరిశీలిస్తే తరాల మధ్య పేదరికం అదే విధంగా కొనసాగింపు ఉండేందుకు, తద్వారా సమాజంలో మహిళలకు అట్టడుగు స్థాయిలో ఉంచేందుకు బాల్యవివాహాలు దోహదం చేస్తున్నాయని, చిన్న వయసులో గర్భధారణ, కుటుంబంలో ప్రధాన పాత్ర పోషించాల్సి రావడం వ్యక్తిగతంగా, సమాజపరంగా తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ శిశు మరణాల సంఖ్య, బాల్య మరణాలు, పురిట్లోనే కన్నుమూయడం లాంటి వాటికి బాల్య వివాహాలే కారణమని సమాజం గుర్తించకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. భారతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, టీవీ ఆర్టిస్ట్ బాలునాయక్ పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by **V.P.CHANDER.** On Behalf of **VNR MEDIA**. Printed at Pragathi Graphics # 6-8-231, Sagara Veedhi, Hanumakonda.
Published at 2-2-414, Nayeem Nagar, Hanumakonda, TS-506001. RNI: TEL TEL 2019/78717, Email: ayudamdaily@gmail.com. Contact: 98480-15695